**Namaste Telangana Main Edn Pg No.13, 25th August, 2014**

http://epaper.namasthetelangaana.com/Details.aspx?id=205532&boxid=719441160




కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్లాటినం జూబ్లీ సిలబ్రేషన్‌లో పాల్గొన్న కేంద్రమంత్రి స్మృతి ఇరానీ

# గురుశిష్యుల బంధం విడదీయలేనిది

- దేశీయ విద్యావిధానంలో మార్పులు తేవాలి
- ఫిబ్రవరి 21న మాతృభాష దినోత్సం
- 'కేశవ్ మెమోరియల్' 75వ వార్షికోత్సవ సభలో కేంద్రమంత్రి స్మృతి ఇరానీ



హిమాయత్‌నగర్ (హైదరాబాద్), ఆగస్టు 24 (టీ మీడియా): గురు శిష్యుల బంధం విడదీయలేనిదని కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి స్మృతి ఇరానీ అన్నారు. భారతీయ విద్యా విధానంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరముందని, త్వరలోనే నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీ 75వ వార్షికోత్సవ సభ ఆదివారం నారాయణగూడలోని ఆ కళాశాల ఆడిటోరియంలో జరిగింది. ఈ సభకు స్మృతి ఇరానీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం విద్యా బోధన సవాళ్లతో కూడుకున్నదని, మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా ఉపాధ్యాయులు శిక్షణ పొంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. దేశంలోని గొప్ప వ్యక్తులను మరచిపోతున్నామని.. సాంస్కృతిక విద్య, విలువలను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన అవసరముందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆశించిన విధంగా మేడిన్ ఇండియా కార్యక్రమానికి అందరూ చేయూతనివ్వాలని అన్నారు. 2015 ఫిబ్రవరి 21న మాతృభాష దినోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో రోజు రోజుకు భ్రూణ హత్యలు పెరుగుతున్నాయని.. మహారాష్ట్రలో జరిగిన భ్రూణ హత్యను చూసి తాను చలించిపోయాయని పేర్కొన్నారు. ఇంటికి ఆడపిల్లను లక్ష్మిగా భావిస్తామని, అలాంటి లక్ష్మిని వైద్యులు రూ.3వేలు తీసుకొని భ్రూణ హత్యలు చేయడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ కేశవ్ విద్యా సంస్థలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని ప్రశంసించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ.. ఈ విద్యాసంస్థ ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. భారతీయ, సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులు ఆసక్తి కనబరచాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో డాక్టర్ ఎంపీఎస్ ప్రసాద్, ప్రొఫెసర్ ఆర్ ప్రదీప్‌కుమార్, నీల్ గోఖలే, ఎంపీ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే జీ కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి, కేశవ్ మెమోరియల్ విద్యా సంస్థల కార్యదర్శి హరిహర శర్మ పాల్గొన్నారు.

**Andhrabhoomi Main Edn Pg No.1 and 7, 25th August 25, 2014**

http://epaper.andhrabhoomi.net/articledetailpage.aspx?id=853856

http://epaper.andhrabhoomi.net/articledetailpage.aspx?id=853960

# చదువులు మారాలి

- సాంస్కృతిక విలువలు నేర్వాల్సిన తరుణమిది
- నూతన జాతీయ విద్యా విధానం రూపొందిస్తాం
- రాష్ట్రాలు, రీజియన్ల వారీగా చర్చిస్తాం
- ఫిబ్రవరి 21న మాతృభాషా దినోత్సవం
- మానవ వనరుల మంత్రి స్మృతీ ఇరానీ

**ఆంధ్రభూమి బ్యూరో**

హైదరాబాద్, ఆగస్టు 24: మారుతున్న కాలానికి, పరిస్థితులకు అనుగుణంగా నూతన జాతీయ విద్యా విధానం రూపొందిస్తామని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి స్మృతి ఇరానీ ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో 1986లో రూపొందించిన విద్యా విధానం అమల్లో ఉందని పేర్కొన్న ఆమె, 2014 వరకు వచ్చిన మార్పులకు అనుగుణంగా నూతన విద్యా విధానం రూపొందించాల్సిన అవసరం ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాలు, రీజియన్ల - మిగతా 7వ పేజీలో

1వ పేజీ తరువాయి

# చదువులు మారాలి

వారీగా చర్చలు నిర్వహించి కొత్త విధానం రూపకల్పన చేస్తామన్నారు. అలాగే ఫిబ్రవరి 21న దేశవ్యాప్తంగా మాతృభాషా దినోత్సవం నిర్వహిస్తామని ప్రకటించారు. సిబిఎస్ఇ, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ పాఠశాలలతో సహా అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఆదివారం హైదరాబాద్ నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ విద్యాలయం ప్లాటినం జూబ్లీ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు సాంస్కృతిక విద్యా విలువలు నేర్చుకోవాలని సూచించారు. నేటితరం విద్యార్థులు జాతి కోసం జీవితాల్ని త్యాగం చేసిన అనేకమంది మహనీయులను మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వన్ ఫ్లాగ్.. వన్ నేషన్ అనే నినాదంతో త్వరలోనే సాంస్కృతిక సప్తాహ్ పేరిట వారంపాటు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తద్వారా నేటి యువత కోసం మహనీయుల జీవితాలపై ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. గురు శిష్యుల బంధం విడదీయరానిదని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ వ్యాఖ్యానించారు. ప్రస్తుత కాలంలో బోధన రంగం అనేక సవాళ్లతో కూడుకున్నదిగా మారిందని వ్యాఖ్యానించారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా గురువులు కూడా శిక్షణ పొంది బోధించాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా మేడిన్ ఇండియా బ్రాండ్ ఆశయం నెరవేర్చేందుకు అందరూ సహకరించాలని సూచించారు.

### భ్రూణ హత్యలు అరికట్టాలి

దేశంలో పెరిగిపోతున్న భ్రూణ హత్యలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్మృతి ఇరానీ పేర్కొన్నారు. మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో భ్రూణ హత్యలు ఎక్కువగా జరుగుతుంటాయి. అక్కడ ఓ డాక్టర్ అబార్షన్లు చేయడంలో ఫేమస్. కానీ సాక్ష్యం చెప్పేవారు లేకపోవడంతో ఆ డాక్టర్‌పై ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. ఈ విషయాన్ని గమనించిన ఓ సామాజిక కార్యకర్త, ఓ టీవీ రిపోర్టర్‌తో కలిసి అండర్ కవర్ ఆపరేషన్ నిర్వహించింది. సాధారణ మహిళల్లాగే క్లినిక్‌కు వెళ్లి వైద్యుడితో మాట్లాడారు. 3 వేలు ఇస్తే అబార్షన్ చేస్తానని వైద్యుడు ఒప్పుకున్నాడు. ఇంతమందికి అబార్షన్‌లు చేస్తారు కదా అలా బయటకు తీసిన పిండాలను ఏం చేస్తారని మహిళ వెంట రిపోర్టర్ అడిగింది. దీంతో క్లినిక్‌లోని ఓ గది తలుపును తెరిచాడు. అందులో ఆరు కుక్కలు చిన్నారుల పిండాలను తింటూ కనిపించాయి. మనం లక్ష్మీదేవిగా భావించే ఆడపిల్లలను ఆ డాక్టర్ కుక్కలకు భోజనంగా వేస్తున్నాడు. అలాంటి దౌర్భాగ్య స్థితికి సమాజం చేరుకుంది. ఆ వైద్యుడికి కాలేజీ సర్టిఫికెట్ మాత్రమే ఇచ్చింది. కానీ మానవత్వాన్ని నేర్పలేకపోయింది. ఇలాంటి వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉంది అని భావోద్వేగంతో చెప్పారు. కార్యక్రమంలో కేశవ్ విద్యాలయాల చైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి ఎల్ నర్సింహారెడ్డి, షార్ డైరెక్టర్ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్, ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్, కళాశాల డైరెక్టర్ నీల్ గోప్టే మాట్లాడారు.

సాక్షి Sakshi Main Edn Pg No.2, 25th August 25, 2014

http://epaper.sakshi.com/apnews/Hyderabad-Main_Edition/25082014/Details.aspx?id=2428448&boxid=25613868

# నూతన విద్యావిధానంపై అభిప్రాయ సేకరణ

సాక్షి, హైదరాబాద్: నూతన జాతీయ విద్యా విధానంపై చర్చ ద్వారా అభిప్రాయసేకరణ జరపనున్నట్లు కేంద్ర మానవవనరుల అభివృద్ధి మంత్రి స్మృతీ జుబిన్ ఇరానీ వెల్లడించారు. ఈ సందర్భంగా వెల్లడయ్యే అభిప్రాయాలు, చర్చల సరళిని అధ్యయనం చేసి భవిష్యత్ విధానాన్ని రూపొందిస్తామని ప్రకటించారు. ఆదివారం కేశవ స్మారక విద్యాసమితి ప్లాటినం జూబ్లీ (75వ వార్షికోత్సవం) సందర్భంగా 'భారతీయ విలువల దృక్కోణంతో మన విద్యావ్యవస్థ పునర్వ్యవస్థీకరణ' అంశంపై జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. 1986లో రూపొందించిన జాతీయ విద్యావిధానాన్ని ఇప్పటికీ దేశంలో అనుసరిస్తున్నామని, దీనిని మారిన అవసరాలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త ఆశలు, ఆశయాల సాధనకు ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో భారతదేశం నూతన ఆవిష్కరణలతో కొత్త పుంతలు తొక్కి ముందుకు సాగాలన్నారు.

**భ్రూణ హత్యలపై ఆవేదన**

తల్లి గర్భంలో ఉండగానే ఆడ శిశువులను హత




మార్చడం అత్యంత దుర్మార్గమని కేంద్ర మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. మహారాష్ట్రలోని భీడ్‌లో ఓ డాక్టర్ ఈ దురాగతాలకు పాల్పడమే కాకుండా, గర్భస్థ పిండాలను హత మార్చి బయటకు తీశాక కుక్కలకు ఆహారంగా వేయడం హేయమని ఆవేదన వెలిబుచ్చారు. ఆ డాక్టర్‌కు యూనివర్సిటీ వైద్య విద్యను నేర్పింది కానీ.. మానవత్వాన్ని నేర్పలేదనేది ఇటువంటి ఘటనల ద్వారా స్పష్టమవుతోందన్నారు. 2015, ఫిబ్రవరి 21వ తేదీన మాతృ

- ఫిబ్రవరి 21న మాతృభాషా దినోత్సవం
- కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ

భాషా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు స్మృతీ ఇరానీ ప్రకటించారు.

**పింగళి వెంకయ్య గురించి తెలుసుకోండి**

ప్రతిరోజు గూగుల్‌లో ప్రపంచంలో ఏవేవో విషయాలు తెలుసుకునే వారు కొంత సమయాన్ని కేటాయించి జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్యను గురించి, మనదేశ సంస్కృతి, వారసత్వాలను గురించి తెలుసుకోవాలని మంత్రి కోరారు. హైకోర్టు న్యాయమూర్తి ఎల్.నర్సింహారెడ్డి మాట్లాడుతూ గతంలో కుటుంబం, పాఠశాల స్థాయిల్లోనే విలువల బోధన జరిగేదన్నారు. స్వాతంత్ర్యానంతరం కొందరు వ్యక్తుల ప్రమేయంతో విద్యా విధానం మారిపోయిందన్నారు. విలువల్లో క్షీణతతో పాటు ఉపాధ్యాయులకు కూడా గౌరవం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. షార్ డైరెక్టర్ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ మాట్లాడుతూ గత 50 ఏళ్లలో అంతరిక్ష పరిశోధనలో.. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ గణనీయమైన ప్రగతిని సాధించామన్నారు. ఈ సదస్సులో ఐఐటీ-హైదరాబాద్ ఎర్త్‌క్వేక్ ఇంజనీరింగ్ రిసెర్చ్ సెంటర్ అధిపతి ప్రొఫెసర్ ఆర్.ప్రదీప్‌కుమార్, కేశవ్ మెమోరియల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ నీల్ గోగ్టే మాట్లాడారు.

**బాబుతో ఇరానీ భేటీ**

కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ ఆదివారం ముఖ్యమంత్రి బాబును ఆయన నివాసంలో కలిశారు. ఏపీలో నెలకొల్పే 13 కేంద్ర విద్యాసంస్థలకు భూమి కేటాయింపులు పూర్తి చేసినందున, వాటిని త్వరగా ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని బాబు కోరారు. సమావేశంలో ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి కంభంపాటి రామ్మోహనరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, సీఎం కార్యదర్శులు అజయ్ సహానీ, గిరిధర్ కూడా పాల్గొన్నారు.

THE NEW INDIAN EXPRESS

Monday, August 25, 2014

http://www.newindianexpress.com/states/telangana/Education-Policy-Smriti-Hints-at-Course-Correction/2014/08/25/article2397121.ece

# Education Policy: Smriti Hints at 'Course Correction'

By Express News Service

Published: 25th August 2014 06:00 AM

- 

Union minister for HRD Smriti Zubin Irani listens to Keshav Memorial group of institutions president L Narasimha Reddy at a symposium on ‘Restructuring our education system with Bhartiya perspective of values’ in Hyderabad on Sunday. Satish Dhawan Space Centre director MYS Prasad is at right. | A SURESH KUMAR

HYDERABAD: The Union government will undertake “course correction” in the current education policy of the country and make changes to the previous models, if need be, to suit the needs of the modern world, human resource development minister Smriti Irani has said.

Participating in a symposium organised by  Keshav Memorial Educational Society here on Sunday to commemorate 75 years of its establishment, she said that a national debate would be held across the country to bring about changes to the current framework of education and efforts would be made to elicit the views of academics in all respects.

Speaking on ‘Restructuring our education system with Bharateeya perspective of values’, she said that The National Policy on Education (NPE), being followed now, was formulated in 1986. To bring about a resurgence in India’s educational sector, the country needed a new education policy set in the context of 2014, she remarked.

According to her, the new education policy would factor in new aspirations and possibilities of the younger generation and would help the country fulfil the ‘Make in India’ dream voiced by prime minister Narendra Modi in his Independence Day speech.

Matrubhasha Divas: On the lines of Sanskrit Week previously held on August 7 and 13 across the country,  all schools affiliated to CBSE will celebrate Matrubhasha Divas on February 21 next year to honour one’s mother tongue. She appealed to all schools across the country to be part of the initiative.

Celebrate Our Culture: The Union minister said that it is important for the younger generation to integrate one’s culture into their daily lives. “Today, young people read about international celebrities on the Internet. But they do not think about their own past glory and leaders who helped all of us to be one nation and bear one flag despite the differences. It is time we celebrate our culture,” Irani concluded.

THE HINDU

**HYDERABAD, August 25, 2014**

http://www.thehindu.com/todays-paper/tp-national/tp-andhrapradesh/centre-to-initiate-debate-on-course-correction/article6348221.ece?ref=sliderNews

# Centre to initiate debate on 'course correction'

Special Correspondent




High Court of Judicature (Hyderabad) Judge L. Narasimha Reddy having a word with Union Minister Smriti Irani during a symposium in Hyderabad on Sunday.- PHOTO: NAGARA GOPAL

Union Minister for Human Resource Development Smriti Zubin Irani has said a course correction of the country's education policy is required to "make an India of made in India" possible.

As part of that, a debate will be initiated across the country soon on formulating the new education policy.

Ms. Irani said that last time, the national education policy was formulated in 1986, but for an India of new aspirations and possibilities in 2014, a new education policy was required to build a resurgent nation which would be stronger, resilient and humane.

State-wise and region-wise national debate will be initiated soon and the deliberations would study the ill-effects of the initiatives undertaken in the past and formulate the new education policy with a vision for the future, she stated.

Speaking at a symposium on 'Restructuring of our education system with Bharatiya perspective of values' as part of the platinum jubilee celebrations of Keshav Memorial

Educational Society here on Sunday, the Union Minister said it was unfortunate that the present day youth, particularly students who Google international celebrities, did not recognise the nation's intrinsic self and its legends.

There is a need to remember the nation's past and to pay humble respect to those who laid down their lives to enable us to live under a one flag-one nation, Ms. Irani said.

She requested students to find some time and space in their busy schedule to respect the nation's greats and celebrate their wisdom.

**'Matrubhasha Diwas'**

Stating that the HRD Ministry had decided to celebrate 'Matrubhasha Diwas' (mother tongue day) on February 21 next year in all CBSE schools, Kendriya and Navodaya Vidyalayas, the Union Minister suggested that the institutes of higher learning also participate.

Director of SHAR, M.Y.S. Prasad, said that science could not be indifferent to values and ethics and all scientists and engineers should have certain fundamental values to help the society. Prof. Pradeep Kumar of IIT-Hyderabad, chairman of KMES, Justice L. Narasimha Reddy, and others spoke.

DECCAN Chronicle Monday, Aug 25, 2014



# National education policy to be finalised soon says Smriti Irani



Union HRD minister Smriti Irani (Photo: PTI/File)

**Hyderabad:** The Union HRD minister Smriti Irani said that a new National Education Policy will be formulated soon.

The NEP being followed currently in the country was formulated in 1986 and modified in 1992.

Ms Irani was speaking at a symposium on "Restructuring Education with Bharateeya Perspective of Values" at the Keshav Memorial Institute of Technology here.

She said that the country needed a new NEP reflecting the aspirations of the country in this age.

"We need course correction. And for that we will initiate national debate, deliberations at the state, national and regional levels to find the ills of the past National Education Policy and formulate a new policy," Ms Irani added.

“How much of the education that we are receiving today lets us reflect on life? Today, we can always find a teacher, but it is hard to find a guru,” she said, adding, “The country is steeped in legend but we don’t celebrate the legends of our country. I had called a meeting with the CBSE chairman and asked if we could have an essay competition on Pingali Venkaiah. Other officials didn’t know who he was.”

Officials added that the focus would be on skill development in the new NEP that would be formulated after the Cabinet expansion at the Centre.

“More focus will be on skill development. They are also planning a new ministry of skill development. The NEP will be finalised after that,” a senior AICTE official said.

Speaking at the symposium earlier, Hyderabad High Court judge, Justice L. Narasimha Reddy, said, "Historians like Max Muller were astonished to see the education system in India. From then, we have drifted to this unfortunate situation."

Director of Satish Dhawan Space Centre Dr M.Y.S. Prasad said, "Development in the space field was possible because of unselfish people. People should have the commitment that the result of their work should lead to the betterment of society."



"Wisdom is the reward you get for a lifetime of listening when you'd have preferred to talk
—Doug Larson"

YOUNG HANS
New Horizons for Gen Next

HYDERABAD | MONDAY 25 AUGUST 2014


http://epaper.thehansindia.com/PUBLICATIONS/THEHANSINDIA/THI/2014/08/25/ArticleHtmls/25082014101001.shtml?Mode=1

# Need course correction: Smriti

OUR BUREAU

**Hyderabad:** Union Human Resource Development minister Smriti Irani said that there is a need for course correction in the education policy.

The union minister said the central government would initiate national debate and deliberation to formulate new education policy at a symposium on 'Restructuring our education system with bharateeya perspective of values' at Keshav Memorial Educational Society here on Sunday.

Irani said that back in 1986 national education policy was formulated. "Narendra Modi said if India has to be a resurgent nation, products have to be brands made in India. Then there is need for a new educational policy that would build a stronger nation," she added.

"The new education policy would study ill effects of all the initiatives undertaken in the past, it would help to formulate a vision for the future," Irani said.

She urged the experts from science and engineering, humanity backgrounds to help formulate new education policy to build stronger and resilient nation.




*Smriti Irani speaking at the symposium in Hyderabad*

Irani said that India is great grandmother of tradition. Isn't it irony that in present context teachers have to be trained when the country has produced great gurus? she remarked.

"A teacher takes responsibility of the academic growth of a student, but a guru makes you responsible for your growth. A teacher answers to your question, but a guru questions your answer, thus helping you find new methodology," she said.

She lamented that the country which has produced many legends like Aryabhata, doesn't recognise its own intrinsic strengthen.

The union minister appealed that February 21, 2015 should be celebrated as mother language day across the nation. She urged all schools and institutes of higher education to take part in the celebration on February 21.

Quoting Mark Twain, Smriti said that India is cradle of human race, but how much of your education reflects on the human being in it. Narrating a real story of a doctor from a Beed district in Maharashtra who used to perform abortions for Rs 3,000 and never get caught by police, she said that doctor received his degree but he couldn't get humanity.

Bandaru Dattatraya MP, BJP national vice-president led Telangana State Upaadhaya Sangam president Sai Reddy submitted a memorandum to the union minister. They urged the minister to implement and fill up the post of 434 vacancies out of 475 MEOs and 44 vacancies out of 56 deputy MEOs, abolish contributory pension scheme and implement old system of pension scheme

MYS Prasad, director, Satish Dhawan Space Centre, Sriharikota, Andhra Pradesh, Prof. R Pradeep Kumar, head, earth quake engineering research centre, IIIT-H, Justice L Narasimha Reddy, Judge HC, Hyderabad also spoke on the occasion.